# కర్నూలు | నంద్యాల
# వార్త

26 జనవరి 2026 సోమవారం పేజీలు 4


## ప్రజాస్వామ్యంలో.. ఓటు హక్కు కీలకం

: 16వ జాతీయ ఓటర్ల దినోత్సవంపారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

: అత్యాధునిక సాంకేతికత వినియోగం

**కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్‌లోని సునయ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇచ్చిన వీడియో సందేశాన్ని వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేందుకు 1950లో భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల్లో భారత ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా కొనసాగుతోందని, ఎన్నికల సంఘం అత్యాధునిక సాంకేతికతతో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సౌకర్యవంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం అక్షరాస్యత శాతం కనీసం 80 శాతానికి చేరాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, కనీసం డిగ్రీ స్థాయి వరకు చదువుకుంటే అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ




నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. నూతన యువ ఓటర్లు, సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, కార్యాలయ పరిపాలన అధికారి శివ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్‌కు.. లోనుకావాల్సిందే..!




- డ్వాక్రా మహిళలపై ఆర్పీల నిలువుదోపిడీ రుణం పొందాలంటే చెయ్యి తడిపాల్సిందే
- ఒక్కోగ్రూపు నుంచి వేల రూపాయలు వసూలు.?
- పొదుపు రుణాల్లోనూ వాటాకు డిమాండ్
- మెప్మా స్థానిక అధికారుల కనుసన్నల్లోనే వసూళ్ల దందా.?
- సార్ ఓవర్ (యాక్షన్) వల్ల విసుగు చెందుతున్న సిబ్బంది

**రుణాలు మంజూరు కావాలంటే.. ముందుగానే .. కమీషన్ కు లోను కావాల్సిందేనని పొందుపు సంఘాల మహిళలపై ఆర్పీలు, యానిమేటర్లు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. డ్వాక్రా గ్రూపులకు బ్యాంకులు రుణ చెల్లింపులు బాగా ఉండి, రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినా సరే వాటికి మోకాలడ్డుతున్నారంట. ముందుగా కమీషన్ చెల్లిస్తేనే రుణానికి దరఖాస్తు పెడతామని తెగేసి చెబుతున్నారంట. ఇలా డ్వాక్రా మహి ళలపై యానిమేటర్లు, రిసోర్స్ పర్సన్ (ఆర్పీ)ల దోపిడీ నిత్యకృత్యంగా మారి పోయిందనే చర్చ జోరుగా సాగుతోంది. కానీ వారిపై ఫిర్యాదు చేసేందుకు పొదుపు మహిళలు ముందుకు రావడం లేదంట. ఒక వేళ వచ్చినా తగిన చర్యలుంటాయన్న ఆశ వారికి లేదంట. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో కొందరు రిసోర్స్ పర్సన్(ఆర్పీ)లు ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారు.**

**ఎమ్మిగనూరు క్రైం , జనవరి 25 ప్రభాతవార్త :**

పొదుపు సభ్యులకు అందుబాటులో ఉండి సంఘాల బలోపేతానికి అవసరమైన సమావేశాలు నిర్వహించాల్సిన వీరు రూటుమార్చి అక్రమార్జనే ధ్యేయంగా బ్యాంకులను బురిడీ కొట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో నకిలీ గ్రూపులు సృష్టించి కోట్లు గోల్‌మాల్ చేసి దిగమింగినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్వాక్రా గ్రూపుల మహిళలను మామూళ్ల కోసం గద్దల్లా వేదించుకుతింటున్నారన్న విమర్శలు న్నాయి. డ్వాక్రా సంఘాల్లో ఏ చిన్న పని జరగాలన్నా చేయి తడపాల్సిన పరిస్థితి ఏర్పడిందంట. స్వావలంబన కోసం ఇచ్చే రుణాలు మొదలు అత్యవసర పరిస్థితుల్లో తాము దాచుకున్న పొదుపు డబ్బులపై తీసుకునే రుణాలకు కూడా గ్రూపు సభ్యులు భారీ మొత్తంలో నజరాన చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. ఈ పరిస్థితిపై మహిళలు గగ్గోలు పెడుతున్నా ఏమాత్రం వెరవకుండా పట్టణాల్లోని మెప్మా రిసోర్స్ పర్సన్లు, గ్రామాల్లోని సెర్ప్ యానిమేటర్లు అందినకాడికి మహిళలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

**రాబందుల్లా ఆర్పీ, యానిమేటర్లు.!**

ఎమ్మిగనూరు పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో 2వేల దాక స్వయం సహాయక బృందాలు (డ్వాక్రా గ్రూపులు)

• వివరాలు 2లో

## హద్దు మీరుతున్న.. వడ్డీ జలగలు..!

- లైసెన్సులు లేకుండా జోరుగా వ్యాపారం
- అధిగ వడ్డీలు వసూలు చేస్తూ దోపిడీ చేస్తున్న వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నియంత్రణలేమితో మితిమీరుతున్న వడ్డీ వ్యాపారస్తులు, ప్రైవేటుఫైనాన్స్ సంస్థలు
- ఆర్థికంగా చితికిపోతున్న సామాన్యులు, చిన్న వ్యాపారస్తులు




**ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని.. వడ్డీ వ్యాపారస్తులు జలగలా అవతారమెత్తి ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నందు ప్రైవేటు వ్యక్తుల సమూహాలు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు విచ్చల విడిగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్నాయి. సామాన్య మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ బ్యాంకుల చుట్టు తిరిగి రుణాలు తీసుకునే పరిస్థితులు నేడు లేవు. అన్ని అర్హతలు ఉన్నా ప్రభుత్వ బ్యాంకులు నిబంధనలు సాకుతో రుణాలు ఇవ్వడంలేదు. వీటిని గ్రహించిన ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు పట్టణాలను జల్లడ పడుతూ రుణాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నారు. అప్పు ఇచ్చే సమయంలో ఖాళీ ప్రామ్సరీ నోట్లు, ఖాళీ చెక్కులు, స్థిరాస్థి పత్రాలు ఉంచుకుని అప్పులు ఇవ్వడం జరుగుతోంది.**

**కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త, ప్రతినిధి :**

అప్పు ఇచ్చే వ్యక్తులు గానీ, సంస్థలు గానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి లైసెన్సులు తీసుకోవడంలేదు. ఆంధ్రప్రదేశ్ మనీ లెండింగ్ యాక్ట్ ప్రకారం లైసెన్సులు లేని వడ్డీ వ్యాపారం నేరం. అక్రమ వడ్డీ వ్యాపరస్తులు రోజూ, వారం, నెల ప్రకారం మూడు నుంచి పది రూపాయల అధిగ వడ్డీ వసూలు చేస్తూ సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారస్తుల శ్రమను దోచుకుని కోట్లకు పడగలెత్తుతున్నారు. కొన్ని ప్రాంతాలలో మైక్రో ఫైనాన్స్, కాల్ మనీ పేరిట మహిళల మాన ప్రాణాలు దోచుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. వడ్డీ వ్యాపరస్తుల కబంధ హస్తాల నుంచి బయట పడటానికి పలు మార్గాలు ఉన్నాయి. వారికి భయపడి ఆత్మహత్య వంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా చట్టపరంగా పోరాడాలి. కోర్టు ఆర్డర్ లేకుండా అప్పుదారుడు నీ వాహనాన్ని గానీ ఇంటి సామాగ్రి గానీ తీసుకెళ్లే హక్కు లేదు. రుణదారుడి నుంచి వేధింపు శృతి మించితే సాక్ష్యాలతో స్థానికి పోలీసు స్టేషన్ సంబంధిత సంస్థ మరియు ఆర్బీఐ అంబుడమ్స్ మన్‌కు ఫిర్యాదు

• వివరాలు 2లో

## గన్ మిస్ ఫైర్.. ఏ ఆర్ కానిస్టేబులు మృతి..!





**డోన్ రూరల్ జనవరి 25 ప్రభాతవార్త :**

డోన్ రైల్వే జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో ప్రమాదవ శాత్తు గన్ ఫైరై ఈ ఆర్ కానిస్టేబుల్ పెద్దయ్య మృతి చెందినట్లు గుంతకల్ జీఆర్పి డిఎస్పి శ్రీనివాస్ ఆచరి కర్నూల్ రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి డోన్ జి ఆర్ పి ఎస్సై బిందు మాధవి తెలిపారు వివరాలకు వెళితే..

గత రాత్రి డ్యూటీ ముగించుకొని వేకువజామున మూడు గంటలకు జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో గన్ సరెండర్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగిందని సహకార సిబ్బంది తెలిపారు మృతుని స్వగ్రామం సి బెళగల్ మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు తక్షణ సహాయం కింద ప్రభుత్వం లక్ష రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై బిందు మాధవి తెలిపారు

## బ్రేక్ ఫెయిల్ కావడంతో..

**: చెట్ల పొదల్లో దూసుకు వెళ్లిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు**

**: స్వల్ప గాయాలతో బయటపడ్డ తెలంగాణ ప్రయాణికులు**

**: త్రుటిలో తప్పిన ప్రమాదం**

**: ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షేత్ర గాత్రులు**



**బనగానపల్లె నవంబర్ 25 ప్రభాతవార్త :**

మండలంలోని యాగంటి దేవస్థానం సమీపంలో గల ఘాట్ రోడ్ లో కటికవానికుంట గ్రామమునకు పోవు దారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాదు నుండి శ్రీ మద్దిలేటి స్వామి దర్శనానికి పోయి యాగంటి దేవస్థానానికి వస్తుండగా ఘాట్ రోడ్ లో దిగుమారు రోడ్డు దిగుతుండగా ట్రావెల్ ప్రైవేట్ బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి లోయ పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకు వెళ్లడం ఆదివారం చోటు చేసుకుంది బస్సు లో 28 మంది ప్రయాణికులు ఉన్నారు కొంతమంది కి గాయాలు కాగా ప్రాణ నష్టం జరగలేదు స్థానికులు సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య క్షేత్ర గాత్రులను బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ గతంలో కూడా యాగంటి నుంచి మద్దిలేటి స్వామి పోయే ఘాటు రోడ్డు నందు చాలా ప్రమాదాలు జరిగాయని తెలిపారు ఈ ఘాట్ రోడ్డు నందు మలుపులు ఉన్నాయి మద్దిలేటి స్వామి యాగంటి దేవాలయా లకు ఈ ఘాట్ రోడ్డు నందు రోజు వాహనాలలో అధిక సంఖ్యలో భక్తులు ప్రయాణాలు చేస్తూ ఉంటారన్నారు. ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.



## గణతంత్ర దినోత్సవానికి.. ఏర్పాట్లు పూర్తి

**: అడిషనల్ ఎస్పీలతో భద్రతా ఏర్పాట్ల సమీక్ష**

**: పార్కింగ్, అతిథుల భద్రతపై ప్రత్యేక దృష్టి**





**కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త :**

జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ఈ రిహార్సల్స్‌కు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్ హాజరై గౌరవ వందనం స్వీకరించి కవాతును పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ ఏర్పాట్లు, అతిథుల గ్యాలరీలు, స్టాల్స్‌ను అడిషనల్ ఎస్పీలు పరిశీలించారు. వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్న నేపథ్యంలో అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సివిల్, ఏఆర్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేరాల నియంత్రణకు, అనుమానాస్పద వ్యక్తుల ఆచూకీ గుర్తించేందుకు కర్నూలు పోలీసులు ఆదివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ల పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల హద్దుల్లో లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జీల్లో బస చేస్తున్న వారి వివరాలు, బస వ్యవధి గురించి విచారణ చేపట్టి ఆధార్ తదితర గుర్తింపు కార్డులు, లాడ్జి రిజిస్టర్లు పరిశీలించారు. అదేవిధంగా లాడ్జి యజమానులు పోలీస్ శాఖ గతంలో సూచించిన భద్రతా ప్రమాణాలు, మార్గదర్శకాలను పాటిస్తున్నారా లేదా అనే అంశాన్ని అధికారులు తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును కూడా పరిశీలించారు. ఈ తనిఖీలను సీఐలు, ఎస్సైలు పర్యవేక్షించగా, సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## కలెక్టరు రాజకుమారికి.. రాష్ట్ర స్థాయి గుర్తింపు




**నంద్యాల,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారికి రాష్ట్రస్థాయి గుర్తింపు లబించింది అలాగే ప్రశంసాపత్రముతో పాటు నగదు పురస్కారము లబించింది. జాతీయ ఓటర్ల దినోత్సవములో నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి ఉత్త కలెక్టరుగా అవార్డు లబించింది. విజయవాడలో అదివారము నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవము సందర్భముగా సమగ్ర ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అదికారి గా విశేష సేవలు అందించినందుకు గాను కలెక్టరు రాజకుమారి రాష్ట్ర స్థాయి గుర్తింపుతో పాటు అవార్డు లబించింది,. నంద్యాల జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా సమర్ధవంతముగా నిర్వహించడములో కలెక్టరు చూసిన కృష్టిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అమె సేవలను ప్రశంసిస్తూ ఈ అవార్డును ప్రదానము చేసింది. ఈ సందర్భముగా నిర్వహించిన అదికారిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి విజయానంద్ మరియు ఎన్నికల రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వివేక్ యాదవ్‌లు కలెక్టరు ప్రశంసా పత్రముమెమెంటోతో పాటు రూ 20000నగదుపురస్కారాన్ని అందించారు. ఎన్నికల నిర్వహణలో నవీన విదానాలలు ఓటర్ల బాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఓటరు అవగాహణచర్యలు సమర్ధవంతముగా అమలు చేయడము ద్వారా అదర్శంగా నిలిచిందని ఈ సందర్భముగా వారు చెప్పారు. ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు నంద్యాల జిల్లా పరిపాలనకు గర్వకారణమని భవిషత్తులో కూగా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతము చేసే దిశగా కృషి కొనసాగుతుందని కలెక్టరు రాజకుమారి అన్నారు.

## అబివృద్ధికి చిరునామా.. మానాయకుడు చంద్రబాబు

**: జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ప్రమాన స్వీకారానికి పోటెత్తిన జనం**

**: మా ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి**





**నంద్యాల, జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి**

అబివృద్ధి అంటేనే మా నాయకుడు చంద్రబాబు నాయుడు అని అలాగే మా నాయకుడు మహిళల పక్షపాతని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టి అధ్యక్షురాలుగా పొణ్యంశాసన సభ్యులురాలు గౌరుచరితారెడ్డి కార్యదర్శిగా యన్‌యండిఫిరోజ్‌ను అదిష్టానము నియమించింది. అదివారము వాఇరు నంద్యాల మండలంలోని చాబోలు రస్తాలో ఉన్న యస్‌ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రయాణ స్వీకార కార్యక్రమము మంత్రులు,బిసి జనార్ధనరెడ్డి యన్‌యండి ఫరూక్‌ల సారథ్యంలో అట్టహాసముగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనం పోటెత్తారు.ముందుగగా నందమూరితారకరామారావు విగ్రహానికి జ్యోతిప్రజళ చేసి అనంతరము కార్యక్రమము ప్రారంబించారు ఈసందర్భముగా అద్యక్షకురాలుగా గౌరు చరితారెడ్డి కార్యదర్శిగా యన్‌యండిఫిరోజ్ ప్రమాణ స్వీకారము చేశారు అనంతరము సభను ఉద్దేశించి మంత్రులు బిసి ఫరూక్‌లు మాట్లాడుతూ గతంలో అబివృద్ధిని అటకెచ్చించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన సమస్యలు విలయతాండవము అడేవని తాఉ అదికారములోకి వచ్చిన పిదప వాటిని చక్కదిద్దుతున్నామన్నారు. ముఖ్యంగా మా నాయకుడు చంద్రబాబునాయుడు అంటనే అబివృద్దికి చిరునామా అన్నారు. ఒక వైపు సంక్షేముతో పాటు అబివృద్దిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని ఒక్కొరటిగా నేరవేరుస్తున్నామని చెప్పారు. గతంలో పరిశ్రమలు వచ్చేవి కావని నేడు కోట్లు కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. గతంలో ఉన్న పరిశ్రమలు పారిపోయే విదముగా చేశారని వాటిని తిరిగి రాష్ట్రానికి రప్పించు పనిలో మా నాయకుడు ఉన్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యంయల్ఎ బుడ్డారాజశేఖరరెడ్డి నందికొట్కూరు యంయల్ఎ గిత్తాజయసూర్య, మల్లెల రాజశేఖరు, గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదోని ఆణిముత్యం సూరజ్ అద్భుత విజయం..

**: నీట్ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 14వ ర్యాంకు**

**ఆదోని క్రైమ్ జనవరి 25, ప్రభాతవార్త :**

మన ఆదోని గడ్డ సత్తా ఏంటో జాతీయ స్థాయిలో మరోసారి నిరూపితమైంది. పట్టణానికి చెందిన జేపీ సూరజ్ నీట్ సూపర్ స్పెషాలిటీ సర్జికల్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 14వ ర్యాంకు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. చార్టెడ్ అకౌంటెంట్ రవిశంకర్, నళిని కుమారి దంపతుల కుమారుడైన సూరజ్, ఇప్పటికే ఎంఎస్ పూర్తి చేసినా సర్జికల్ విభాగంపై ఉన్న మక్కువతో పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి ఈ ఘనత దక్కించుకున్నారు. తనకొచ్చిన ఈ మెరుగైన ర్యాంకుతో గ్యాస్ట్రో లేదా అంకాలజీ వంటి కీలక విభాగాల్లో సీటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాధారణ యువకుడి నుంచి జాతీయ స్థాయి ర్యాంకర్ వరకు ఆయన సాగించిన ఈ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా సూరజ్‌ను పలువురు ప్రముఖులు అభినందిస్తూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.



# భవిష్యత్తు నిర్ణేతలు ఓటర్లే..



**కర్నూలు మున్సిపల్, జనవరి 25, ప్రభాతవార్త:** భారత ప్రజాస్వామ్యంలో పౌరుడు తనతో పాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్ణేయించేందుకు రాజ్యాంగం కల్పించిన శక్తివంతమైన ఆయుదం ఓటేనని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత ్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జడ్పీ కార్యాలయం నుండి రాజ్‌విహార్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కూడలిలో ఉద్యోగులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు బిఎల్ఓలకు ప్రశంసపత్రాలు, జ్ఞా పికలు అందజేశారు. ఈసందర ్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు వెలకట్టలేని ఆయుదమని ధనిక-పేద తేడా లేకుండా 18 ఏళ్ల నిండిన ప్రతిపౌరుడికి ఈ హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. ఐదేళ్ళకు ఒకసారి వచ్చే ఎన్నికలు నేతల భవిష్యత్తుతో పాటు రాష్ట్ర దేశ దశ-దిశను మార్చగలవని పేర్కొన్నారు. ఓటు హక్కును పారదర్శకంగా వినియోగిస్తే అనేక ప్రయోజనాలుంటాయని దుర్వినియోగం చేస్తే నష్టమేనని స్పష్టం చేశారు. ఓటును అమ్ముకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఒత్తిడిలకు లొంగకుండా నిజాయితీగా ఓటువేసినప్పుడుఓటుకు సార్థకత చేకూరుతుందని ఆర్వో తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్వో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణమూర్తి, ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్, సూపరింటెండెంట్ సబ్బన్నలు పాల్గొన్నారు.

## జానాలగూడెం బాధితులకు అండగా ఉంటాం..

**కొత్తపల్లె. జనవరి 25, ప్రభాతవార్త:** జానాల గూడెం బాధితులకు అండగా ఉంటామని పివి రావు మాలమహానాడు నందికోట్కూరు తాలుక అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని జానాలగూడెం నందు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దేశ్వరం వద్ద బోటు తిప్పుకునే విషయంలో పోలీసులు మాల కులానికి 11 మందిపైకేసు నమోదుచేసి 9 మందికి రిమాండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యల వల్ల గ్రామంలో ఉన్న మాల కుటుంబాలు, మహిళలు భయాభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అన్యాయంగా బనాయించిన కేసులు ఎత్తివేసి అందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పివి రావు మాలమహానాడు నాయకులు సంపత్‌కుమార్, కదిరి సుబ్బన్న, దాసు, అంకన్న, శేఖర్, మధు, నడిపెన్న, రాజు, మహేష్‌లు ఉన్నారు.

## ఏఐటియు మహాసభలు జయప్రదం చేయండి

**కొత్తపల్లె, జనవరి 25, ప్రభాతవార్త:** ఈనెల 27 మంగళవారం ఆత్మకూరు మార్కెట్‌యార్డు నందు జరిగే ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయాలని కొత్తపల్లె మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం మండల కేంద్రం కొత్తపల్లె, నందికుంట, సంగరాజుపల్లె గ్రామాల్లో కరపత్రాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మనదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘమని కార్మికుల హక్కుల కొరకు జీవన ప్రమాణాల పెరుగుదల కొరకు అలుపెరగని పోరాటం చేసిందన్నారు. ఇంత ఘన చరిత్ర కలిగిన ఏఐటియుసి మహాసభలను జయ ప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి మోక్షేశ్వరుడు, శ్రీరాములు, కార్మిక సంఘం కార్యదర్శి భీమలింగం, నందికుంట బాలు, ఏఐటియుసి సభ్యులు పాల్గొన్నారు.

## దేవుడు పూజింపబడే గ్రామం ధన ధన్యాలతో వర్ధిల్లుతుంది



**అవుకు రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:** ఎక్కడైతే దేవుడు పూజింపబడతాడో ఆ గ్రామం పాడిపంటలతో ధన ధన్యాలతో సుఖశాంతులతో గ్రామం విరాజిల్లు తుందని నట్టల రాంబాబు తెలిపారు. అవుకు మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో అతిపురాతనమైన ఆంజనేయస్వామి టెంపుల్ వందసంవత ్సరాలుగా పైబడి శిథిలావస్తుకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నటువంటి గుడిని రాంబాబు అనే యువకుడు నడుం బిగించి తన ఆర్థికస్థోమతను అధిగమించి గుడిని బాగుచేయించి ఎంతో ఆందంగా తీర్చిదిద్దారు. దీంతో గ్రామంలో పెద్దలు, మరియు గ్రామ ప్రజలు ఆ యువకుడిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆ గ్రామంలో ఎంతో ఎంతో మంది ప్రభుత్వ ఉన్నతస్థాయి నియామకంలో ఉన్నా ఏవరుపట్టించుకోకపోవడం కొసమెరుపు. ఎంతో ప్రైవేట్ సంస్థలో చిన్నతరహా ఉద్యోగం చేస్తు తన కుటుంబాన్ని పోషించుకుంటున్న రాంబాబు ఆ గుడి అలా శిథిలావస్థకు వెళ్లడం తనను ఎంతో కలిసివేసిందని తనకు తగినంతలో ఉన్నంతలో నెల నెలల జీతంలో కాస్త పక్కకు తీసి అభివృద్ధి చేశారు. రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో ఇలాగే కులమతాలకు అతీతంగా పాడుబడుతున్న గుడులను బాగుచేస్తుంటే చాల బాగుంటుందని తెలిపారు.

## హనుమంతుగుండం సొసైటిలో డిపాజిటర్లకు చెక్కులు పంపిణి

**కొలిమిగుండ , జనవరి 25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం ప్రాధమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో డిపాజిట్ చేసిన ఖాతాదారులకు గత వైసీపీలో డిపాజిట్ చేసిన డబ్బులను తిరిగి సొసైటి డబ్బులు రాకుండా ఇబ్బందులు పడిన రైతు సోదరులను గుర్తించి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అండదండలతో నేడు ఉదయం 10 గంటలకు రైతుల డిపాజిట్ చెక్కులను పంపిణి చేస్తున్నారని ఆ సంఘం పరిధిలో ఉన్న రైతులకు తెలియజేస్తున్నట్లు కొలిమిగుండ్ల మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు.

## నూతన విద్యావిధానానికి ప్రత్యామ్నాయంగా ఒక ప్రజా విద్యావిధానం

**కర్నూలు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** నూతన విద్యావిధానానికి ప్రత్యామ్నాయంగా ఒక ప్రజావిధానాన్ని రూపొందించే క్రమంలో భాగంగా బెంగుళూరులో నిర్వహించిన చారిత్రాత్మక నేషనల్ పీపుల్స్ పార్లమెంటు విజయవంతం కావడం చారిత్రాత్మకం అని అల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ పేర్కొంది. దేశ పార్లమెంటు చరిత్రలో ఒకజాతి భవిష్యతు ్త నిర్ణయించే జాతీయ విద్యావిధానం 2020 దేశంలోని విద్యావేత్తలతో విద్యారంగ నిపుణులతో చర్చించి దేశవ్యాప్తంగా చర్చకు పెట్టి ప్రజాభిప్రాయాలను కూడ పరిగణలోకి తీసుకోవడం పార్లమెంటులో కూడ చర్చించి అమోదం పొందడం సాంప్రదాయం. అదే ప్రజాస్వామ్య విధానం. అందుకు భిన్నంగా జాతీయ విద్యా విధానాన్ని కనీసం పార్లమెంటులోచర్చించకుండా, అప్రజాస్వామిక పద్దతిలో కొద్ది మంది క్యాబినెట్ సభ్యులతో అమోదింపచేసుకోవడంతో ప్రజాస్వామ్య విలువకలు రాజ్యాంగ విలువలకు పాతర వేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎన్ఈపి-2020లో విద్యను కేంద్రీకృతం చేయడం, ప్రైవేటీకరణ, అప్రజాస్వామ్యం. రాష్ట్రాల హక్కులను కూడ హరించే విధంగా విద్యలో శాస్త్రీయ అవగాహన లేకుండా చేశారని పేర్కొన్నారు. ప్రజా విద్య విధానం2026 అత్యంత ప్రజాసా ్వమ్యయుతంగా ప్రజా విద్యావిధానం అమోదించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ సుఖదేవ్‌తోరట్, ప్రొఫెసర్ రాయ్ పూలియాని ప్రొఫెసర్ చంద్రశేఖర చక్రవర్తి, ప్రొఫెసర్ మురుగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బెలుంగుహల మీద పుస్తకావిస్కరణ




**కొలిమిగుండ్ల, జనవరి 25, ప్రభాతార్త:** బెలుంగుహాల వద్ద పురావస్తు అధికారి రాయలసీమ పురావస్తు ప్రాంతాలు మరియు దేవాలయాలు గుహల మీద ఒక పుస్తకం తయారుచేసి బెలుంగుహల మేనేజర్ కిశోర్ ఆద్వర్యంలో సంగీతవాణి అద్వాల శేషగిరిరాయుడు అవిష్కరించారు. ఈకార్యక్రమంలో బెలుం గుహల మేనేజర్ కిశోర్ మరియు బాబు, జడలమ్మగారి వెంకటేష్, తదితర గుహల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవాలయం ఉండడం అదృష్టం



**కొత్తపల్లె, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఏకైక సరస్వతీ ఆలయం కొత్తపల్లి మండలంలో ఉండడం ఈప్రాంత ప్రజల అదృష్టమని రాయలసీమ యూనివరి ్శటి వైస్ చాన్సులర్ వెంకట బసవరావు అన్నారు. ఆదివారం కొలనుభారతి క్షేత్రం, సంగమేశ్వర క్షేత్రాలను కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కొలనుభారతిదేవి అమ్మవారిని దరి ్శంచుకొని పలు పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్నసప్త శివాలయాలను దర్శించుకొని చారుఘోషిని నదిని ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆయన ఆలయ పురోహితుల ద్వారా ఆలయ చరిత్ర తెలుసుకున్నారు. సప్తనదుల సంగం తీరంలో వెలసిన ఎగువన ఉన్న ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరస్వతీదేవి ఆలయం నల్లమల అడవుల్లోపచ్చని ప్రకృతి మధ్య అధ్యాత్మికత ఉట్టిపడేలా ఉంద న్నారు. తమ డిమాండ్లకు ఈక్షేత్రంలో అక్షరాభ్యాసాలు చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సంగమేశ్వరం కృష్ణమ్మ పరవళ్ళతో పర్యాటప్రదేశంగా కనిపిస్తోందన్నారు. 8 నెలలు నీటి ఉండి నాలుగు నెలలు భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రపచంలో ఎక్కడ లేదన్నారు. ఆయన వెంట ఆత్మకూరు డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పద్మవతిబాయి, అధ్యాపకులు విద్యాసాగర్, శివరామిరెడ్డి, శ్రీరాజరాజేశ్వరీ పాఠశాల కొత్తపల్లె కరస్పాండెంట్ పురుశోత్తమ్‌రెడ్డిలు ఉన్నారు.

## గవర్నర్ విందుకు పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థికి ఆహ్వానం



**పాములపాడు, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత ్సవం సందర్భంగా నంద్యాల జిల్లాలో అత్యంత విశిష్ట ప్రతిభ కనబరిచిన పాములపాడు మోడల్‌స్కూల్ విద్యార్థి పదిరే మల్లన్న గణతంత్ర దినోత ్సవ వేడుకలు, గవర్నర్ ఇచ్చే విందుకు ఆహ్వానం లభించింది. పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన సాయిలు కుమారుడు మలన్న వ్యవసాయ కుటుంబానికి చెందిన విద్యార్థి 2025లో పదవతరగతి పాములపాడు మోడల్‌స్కూల్ నందు విద్యను అభ్యసించి పదవతరగతిలో అత్యధికంగా 593 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ప్రస్తుతం మల్లన్న న్యూజీవీడులో ట్రిబుల్ ఐటి మొదటి సంవత ్సరం విద్యను అభ్యసిస్తున్నారు. గవర్నర్ ఆహ్వానం లభించడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరవీంద్ర, ఉపాధ్యాయులు, ప్రజలు హార్షం వ్యక్తం చేశారు.

## అతిరథమహారథుల సంక్షంలో ముల్లా రజాక్ ప్రమాణస్వీకారం

**- టీడీపీ జిల్లా అర్గనైజర్ సెక్రెటరీగా ముల్లా రజాక్‌కు టీడీపీ సముచిత స్థానం**

**- భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి - ముల్లా రజాక్**



**రుద్రవరం, జనవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని చిలకలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని పంక్షన్ హాల్‌లో జరిగిన ప్రమాణస్వీకారం అతిరథ మహారథుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యులు భూమా అఖీల ప్రియ, బార్గవ్‌రాం నాయుడు, జగత్ విఖ్యాత్‌రెడ్డిల సారథ్యంలో ముల్లా రజాక్ నంద్యాల జిలా అర్గనైజింగ్ సెక్రెటరీగా తెలుగుదేశం పదవిబాధ్యతలు అప్పగించిందని ముల్లా రజాక్ తెలిపారు. టీడీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హార్షధ్వానాలు, ఆనందోత్సవాల మధ్య ములా రజాక్ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత యంత వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ముల్లా రజాక్ మాటా ్లడుతూ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సారధ్యంలో టీడీపీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమానికి కృషిచేస్తానని ప్రమాణం చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌరు చరితారెడ్డి,ఎన్ఎండి ఫిరోజ్ ఇతర ప్రముఖులు రుద్రవరం మండల చిలకలూరు గ్రామం నుండి ఈడిగే రాముడు, ముల్లా అన్వర్, శిరివెళ్ళ వుశేన్ బాష, లక్ష్మీకాంత్‌యాదవ్, మందలూరు భాస్కర్‌రెడ్డి, శ్రీను, టీడీపీ జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజారావు, ఆల్లడి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అటవీ వన్యప్రాణుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**రుద్రవరం. జనవరి 25, ప్రభాతవార్త:** అటవీ అధికారుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని డిప్యూటి రేంజర్ శ్రీనివాసరెడ్డి సెక్షన్ అధికారి రాణెమ్మలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ప్రాజెక్టు టైగర్ డిప్యూటి డైరెక్టర్ అనురాగ్ మీనా నంద్యాల వారి అదేశాల మేరకు సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ అఫీసర్ ఎస్ ముర్తుజా వలి, అహోబిలం, రెడ్డిపల్లె, ఆర్ నాగులవరం, రుద్రవరం, అప్పనపల్లె, పెద్ద కంబలూరు, గ్రామాల్లో మంజు భార్గవి కళాజాత, ప్రతాప్ మ్యూజిక్ కళాకారుడు, డప్పు కళాశారుడు నంద్యాల వారిచే మ్యాజిక షో జానపద గేయాల ద్వారా అటవీ సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ గురించి అవగాహన నిర్వహించామన్నారు. అడవిలోకి ప్లాస్టిక్ తీసుకెళ్లరాదని, చెట్లను నరకరాదని, అడవికి నిప్పు పెట్టరాదని, అడవిలో మంటలు చేలరేగినపుడు గ్రామ ప్రజలు, పెద్దలు ఆటవీ అధికారులకు సహకరించాలని అడవులను అభివృద్ధి చేయడానికి అడవిలో ప్లాస్టిక్ నిర్మూలనకు, మంటలను అర్పడానికి గ్రామాల్లోకి వన్యప్రాణులు వస్తే ఆ విషయం అటవీ అధికారులకు తెలపాలని అటవీ అధికారులకు సహకరిం చాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని వారు వివరించారు. ఈకార్యక్రమంలో బీట్ అఫీసర్ సురేంద్రగౌడ్, నాగేష్, మేస్త్రీ కిట్టు, పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామి పథకాన్ని కాపాడుకుందాం..!



**బండిఆత్మకూరు. జనవరి 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గతంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద పేదలకు పనులు కల్పించి అసరగా నిలిచేది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని మార్చడం ఉపాధి కూలీల కడుపుకొట్టడమేనని సిపిఎం పార్టీ మండల నాయకులు రత్నమయ్య, రాజులు అన్నారు. ఈమేరకు బండిఆత్మకూరులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిని దెబ్బకొట్టె కొత్త చట్టాన్ని ప్రతిఒక్కరు వ్యతిరేకించాలన్నారు. పేద బడుగు, బలహీనవర్గాలకు ఉపాధి కల్పించి అకలిచావుల నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పాటు అందించిన 2005 మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దుచేయడం బాధకరం అన్నారు. కొత్తచట్టంలో అనేక మార్పులుచేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడానికే కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. మోడీ తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దుచేయాలని 2005లో ఉన్నచట్టాన్నే అమలు చేయాలని వారు సూచించారు.

## నలకదొడ్డి గ్రామ ఉరుసుకు వచ్చే భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం



**పత్తికొండ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో ఫిబ్రవరి 4న అత్యంత వైభవంగా జరిగే "శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం" నకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆస్పరి గ్రామం నుండి నలగదొడ్డి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. నలగదొడ్డి గ్రామంలో "శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి" ఉరుసు మహోత్సవం లో భాగంగా ఫిబ్రవరి,3 వ తేదీన గంధం, 4 తేదీన ఉరుసు, 5 తేదీన జియారత్ ను గ్రామ ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అత్యంత వైభవంగా పండుగను జరుపుకుంటారన్నారు. ఈ ఉరుసు మహోత్సవమును తరతరాలుగా, గత 157 సంవత్సరాలుగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించ పడుతుందని నిర్వాహకులు అన్నారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండి, తమ గ్రామాన్ని, ఇంటిని కాపాడే దేవుడిగా భావించి ఆరాధిస్తారు. ఈ ఉరుసు మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు కే రామలింగప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము, అగ్రహారం గోవిందు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్లు నలకదొడ్డి గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల అధికారిణికి ఉత్తమ సేవా అవార్డు




**ప్యాపిలి, జనవరి 25, ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలను అందించిన ప్యాపిలి తాహసిల్దార్, ఎలక్షన్ ఆఫీసర్ భారతి, సూపరింటెంట్ వి.సుధాకర్ రెడ్డి ఆదివారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ అవార్డులను అందించారు. ఉత్తమ సేవా అవార్డులను అందుకున్న ఎలక్షన్ ఆఫీసర్ భారతి, సూపరింటెంట్ వి.సుధాకరరెడ్డిని ప్యాపిలి తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు..

## హద్దు మీరుతున్న.. వడ్డీ జలగలు..!

**(మొదటి పేజీ తరువాయి) :** చేయవచ్చు. అప్పుదారుడు ఇంటి దగ్గరకు వచ్చి వేస్తే బ్యాంకు ఐడీ కార్డు, చూపించాలని నిలదీయాలి. మీరు ఇంట్లో ఉన్నప్పుడు నోటీసులు గోడలకు అంటించకుండా చేతికి ఇవ్వాలనే నిబంధనలు ఉన్నాయి. మీ పై భౌతిక దాడులకు దిగితే క్రిమినల్ కేసులు స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు. అప్పుదారుడు ఇంటి దగ్గరకు వచ్చి అసభ్యంగా మాట్లాడిని, ప్రవర్తన, బెదిరింపులు, దాడులకు పాల్పడిన ఇరుగుపొరుగు వారి ముందు పరువు తీయడం వంటి కూడా నేరం కిందకు వస్తాయి. లోన్ రికవరీ చేసే ఏజెంట్లు గానీ, వ్యక్తులు గానీ ఉదయం 7 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తర్వాత ఇంటికి రావడం గానీ ఫోను చేయడం గానీ చేయకూడదు. ఇలా అప్పుతీసుకున్న వ్యక్తుల హక్కులు ఉన్నా స్థానిక వ్యవస్థల నిర్లక్ష్యంగా పని చేయకపోవడం వలన సామాన్య, మధ్య తరగతి వ్యక్తుల నడ్డి విరిగిపోతున్నాయి. జిల్లాల్లో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఆర్థిక సంబంధమైన నేరాలు జరుగుతూనే ఉన్నాయి. కర్నూలు నంద్యాల ఆదోని ఎమిగనూరు, పట్టణాలలో ఎలాంటి అనుముతులు లేని వడ్డీ వ్యాపారస్తులు అప్పు తీసుకున్న వ్యక్తుల ఇళ్ల వద్దకు వెళ్లి రాత్రి 11 గంటల వరకూ యథేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నారు. పట్టణాలలో ఎవరూ ఏవిధంగా జీవనం సాగిస్తున్నారనే విషయం పోలీసులు గ్రహించనంతవరకూ వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు మితిమీరుతూనే ఉంటాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం అనుమతులు లేని వడ్డీ వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## కమీషన్‌కు.. లోనుకావాల్సిందే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉన్నాయి. వాటిలో వేల మందికి పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. గ్రూపు నిర్వహణ, సభ్యుల సమావేశం, కార్యకలాపాల్లో సహాయ సహకారాలు అందించేందుకు పట్టణంలో రిసోర్స్ పర్సన్లను మెప్మా నియమించింది. గ్రూపు మహిళలకు సహాయ, సహకారాలు అందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఇప్పుడు రాబందుల వ్యవస్థగా మారిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రూపు మహిళలను పీడించుకుతింటూ.. డ్వాక్రా మహిళలు తమకు కమీషన్ చెల్లించడం అనేది హక్కుగా చెబుతూ వారిపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్ల తెస్తున్నట్లు సమాచారం. ఒక్కో పనికి ఒక్కో రేటు కట్టి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారంట.

**రుణం పొందాలంటే కమీషన్ ఇవ్వాల్సిందే..?** డ్వాక్రా గ్రూపుల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సహాయం చేస్తుంది. ఏదో ఒక స్వయం ఉపాధి పొందుతూ.. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఆ రుణలు తోడ్పడుతాయి. రుణం తీరిన వెంటనే మరోమారు రుణ మొత్తాన్ని పెంచుతూ పోతుంటారు. నిరంతరం జరిగే ఈ ప్రక్రియను ఆర్పీలు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. డ్వాక్రా సంఘాలకు ఇచ్చే రుణాలు బ్యాంకుల నుంచి సభ్యుల ఖాతాల్లో జమ కావాలంటే ఆర్పీ తీర్మానం రాసి సీసీ , టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ సంతకాలు చేయించి అప్రూవల్ చేయించాలి. ఇదే వారికి వరంగా మారిందంట. దీనిని అడ్డం పెట్టుకుని ప్రతిసారి ఇలా రుణం పొందే సమయంలో ఒక్కో మహిళ నుంచి వేల రూపాయల వరకూ ఆర్పీలు వసూళ్లకు పాల్పడుతున్నారు. పొదుపు మహిళలు ఇవ్వడానికి ఇష్టపడకపోతే తీర్మానాలు రాయకుండా ఆపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు ఫిర్యాదులు చేసినా వారికి వాటా చెల్లిస్తున్నందున వెరవని స్థితికి వారు చేరారని చర్చించుకుంటున్నారు. వీటితో పాటు అత్యవసర సమయంలో నెల నెల వారు చేసిన పొదుపు డబ్బులపై తీసుకునే రుణాలకు కూడా వీరి మామూళ్ల బాదుడు తప్పడం లేదంట. కమీషన్ ఇవ్వకుండా పనిమాత్రం జరగడం లేదంట. వీటితో పాటు ప్రతినెలా నిర్వహించే గ్రూపు సమావేశంలో సమావేశంలోని అంశాలు, తీర్మా నాలు రాసినందుకు కూడా చెయ్యి తడపాల్సిందేనట. దీంతో డ్వాక్రా మహిళలు లబోదిబోమంటున్నారు. స్థానిక మెప్మా అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ వసూళ్ల దందా పర్వం కొనసాగుతున్నది ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలని పొదుపు మహిళలు కోరుతున్నారు.

**సారు నిర్లక్ష్యయ సమాధానం..!** స్థానిక మెప్మా అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ వసూళ్ల దందా పర్వం కొనసాగుతుందని, ఎమ్మిగనూరు మెప్మా విభాగంలో డ్వాక్రా గ్రూపుల మహిళలను కమీషన్ కోసం ఆర్పీలు లోన్ మంజూరైన మొత్తంలో కమీషన్ పట్టుకుని ఇస్తున్నారని సిఎంఎం జయవర్ధన్ కు గత మూడు రోజులుగా ఫోన్ చేసి వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుకు ఆయన బిజీ ఉన్న, డ్రైవింగ్ లో ఉన్న అంటూ మెసేజ్ లు పెట్టి నిర్లక్ష్య వైఖరి వ్యవహరించడం జరిగింది. మెసేజ్ రూపంలో వివరణ కోరగా అందుకు ఆయన మెప్మా విభాగం లో ఏవరైనా డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామని మెసేజ్ రూపంలో తెలిపారు. అంతే కాకుండా ఈయనకు జిల్లా అధికారుల సహకారం మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మునిసిపల్ కార్యాలయంలో సిబ్బంది చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఈ సార్ ఓవర్ యాక్షన్ వల్ల సిబ్బంది విసుగు చెందుతున్న ట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ఆదోని జిల్లా గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు .!



**పెద్దకడబూరు, జనవరి 25, ప్రభాతవార్త :** ఆదోని జిల్లా గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని వైసిపి హాయంలో జిల్లా అడగని వాళ్ళు ఇప్పుడు ఎందుకు అడుగుతున్నారని రాజకీయ లబ్ధి కోసమే వైసిపి నాయకులు నాటకాలు ఆడుతున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి విమర్శించారు ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ ఆదోని జిల్లా ఇచ్చేది గాని, తెచ్చేది గాని కూటమి ప్రభుత్వమే ఆదోని జిల్లాకు టిడిపి వ్యతిరేకం కాదని, ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నామన్నారు వైసిపి అధికారంలో ఉండి 26 జిల్లాలు చేసేటప్పుడు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి వైసిపి నాయకులు మాట్లాడకుండా కేవలం వాళ్ళ మంత్రి పదవుల కోసం,సొంత వ్యవహారాల కోసం, పలుమార్లు వైసిపి అధిష్టానంతో మాట్లాడిన వారు జిల్లా కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా, ఇప్పుడు జిల్లా కావలి అని అడగడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు జిల్లా కోసం ర్యాలీలు ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరని మీకు చిత్తశుద్ధి ఉంటే అప్పుడే జిల్లా కోసం కృషి చేసే వారన్నారు వైసీపీ నాయకుల మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో ఆదోని ప్రాంత ప్రజలు లేరని మేము తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆదోని జిల్లా సాధిస్తామన్నారు

## స్టార్ నిర్మాత బండ్ల గణేశ్‌ని కలిసి ఐటీడీపీ నాయకుడు గట్టు తిలక్

**కర్నూలు హాస్పిటల్, జనవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు కోసం వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు కాలినడకన బండ్ల గణేష్ చేపట్టిన సంకల్ప యాత్రలో భాగంగా ఈరోజు కర్నూలు నియోజకవర్గంలోకి పాదయాత్ర మొదలైన సందర్భంగా బండ్ల గణేష్ కలిసి సంఘీభావం తెలిపిన ఐటీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు గట్టు తిలక్ , ఆ వెంకటేశ్వర స్వామి దయతో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆయన పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు, బండ్ల గణేష్ లాంటి వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందని వారు చేస్తున్న పాదయాత్రను ఉద్దేశించి బండ్ల గణేష్ ను కొనియాడారుఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ మల్లికార్జున్ గౌడ్ , ఐటీడీపీ కర్నూల్ నగర అధ్యక్షులు కిరణ్ , తెదేపా నాయకులు రాజు యాదవ్, సందీప్, రాజశేఖర్ రెడ్డి ,నగేష్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రథసప్తమి వేడుకలు

**: ఆలయానికి పోటెత్తిన భక్తులు**



**అవుకు, జనవరి 25, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా అవుకు మండలం శివవరం గ్రామంలో అరుదైన ,పురాతనమైన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి . ఈ దేవస్థానం వేయి సంవత్సరాల క్రితం అప్పటి తూర్పు చాళుక్య రాజులు నిర్మించారని ప్రతీతి. దేవస్థానంలో కుడివైపున కశ్యప ప్రజాపతి ఎడమవైపున ఛాయాదేవి నడుమ శ్రీ సూర్యనారాయణ కలిసి ఉండడంతో ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధిగాంచింది. రథసప్తమి రోజున శ్రీ సూర్యభగవానుని దర్శనం చేస్తే పాపకర్మలు పరిహారమై ఆయురారోగ్యాలు సంప్రాప్తిస్తాయని భక్తుల నమ్మిక. దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించి పూజించుకున్నారు. ప్రతియేటా శివవరం గ్రామస్తులు కమిటీగా ఏర్పడి సూర్య జయంతి మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రథసప్తమి రోజున స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలు చేసి వివిధ పూలమాలలతో అలంకరించి అర్చన చేశారు. 6 గంటల నుంచి సామూహిక ఆదిత్య హృదయ పారాయణం, సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన చెక్కభజన కార్యక్రమం భక్తులను అలరించింది. రథసప్తమి వేడుకలు సందర్భంగా వివిధ మండలాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది వేడుకలను ప్రశాంతంగా నిర్వహించారు.

## ప్లాస్టిక్ భూతాన్ని నివారించాలి

**మంత్రాలయం, జనవరి 25, ప్రభాతవార్త;**



పర్యావరణం కలుషితమవడానికి ప్రధాన కారణమైన ప్లాస్టిక్ భూతాన్ని నివారించడానికి అందరూ కలిసి రావాల్సిన అవసరం ఉందని ఎం.తాండ గ్రామ సర్పంచ్ సుగాలి లక్ష్మి, పెద్దలు రైల్వే వెంకటప్ప, గురు నారాయణలు అన్నారు. గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ గ్రూప్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు చేయాలి ్సన పనిని గ్రామపెద్దలు, ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు చేయడంతో వీరిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్య క్రమంలో మంగప్ప, తులసప్ప, కామాక్షి, వీరేష్, శ్రీను, పీరు, వెంక, బాలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు నిరంతరం పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి




**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః** వైద్యవృత్తిలో ఉన్న డాక్టర్లు నిరంతరం తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక మధుమణి నర్సింగ్‌హోం సమావేశ భవనం నందు వైద్యవిజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఇందులో నంద్యాలకు చెందిన ఐఎంఏశాఖకు చెందిన 14 మంది వివిధ స్పెషాలిటి విభాగాలకు చెందిన వైద్యులు, మల్టీమీడియా ప్రంజేంటేషన్ ద్వారా ప్రసంగించి వైద్యరంగంలో వస్తున్న వినూత్న విధానాలపై వైద్యులకు అవగాహన కలి ్పంచారు. ఇందులో పాల్గొన్న ఐఎంఏ అధ్యక్షుడు డా.శ్రీనివాస్ అధ్యక్షతన నంద్యాల యూరాలజి సొసైటి అధ్యక్షుడు డాక్టర్ భార్గవ్‌రెడ్డి పర్యవేక్షణలో ఐఎంఏ నంద్యాల అకాడమి విభాగం అధ్యక్షులు కార్య దర్శి ్యలు డా.మల్లేశ్వరీ, డా.లలితలు నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొ న్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఒకే శాఖకు చెందిన 14 మంది వైద ్యనిపుణులు వక్తలుగా సదసు నిర్వహించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషమన్నారు. వైద్యులు తమ వైద్యవిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ నూతన అవిస్కరణలు చికిత్సలు గురించి తెలుసుకోవాలని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అస్కారం ఏర్పడుతుందన్నారు. అందుకోసమే ఈనిరంతర విద్య వైద్యసదస్సులు వైద్యుల కోసం నిర్వహిస్తున్నామన్నారు, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా వచ్చిన డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఈసదస్సుకు రెండు అకాడమిక్ క్రిడిట్ పాయిట్లు కేటాయించారని ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్యుడు అవసరానికి ఇటువంటి 6 పాయింట్లు కలిగి వుండాలని వారు తమ రిజిస్ట్రేషన్‌ను రెన్యూ వల్ చేసుకునేసమయంలో ఈపాయింట్లను పరిగణ లోకి తీసుకొని మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యు వల్ చేయడం జరుగుతుందన్నారు. ఈసదస్సు లో వివిధ అంశాలపై డాక్టర్ మధుసూధన్‌రావు, డాక్టర్ బార్గవ్‌రెడ్డి, డాక్టర్ వరదరాజు, డా.సింధుమతి, డా.కోటి శ్రీనివాస్, డా.లక్ష్మీసౌజన్య, డా.శ్రీకాంత్, డా.అరుణకుమారి, డా.రవీందర్, డా.శ్రీహర్ష, డా.శివ, డా.ప్రశాంత్, డా.రవీంద్రనాథ్‌రెడ్డి, డా.పవన్‌లు ప్రసంగించారు.

# ఎరుకల రాజేశ్వరమ్మ సేవలు అమోఘం



**నంద్యాల ఆస్పత్రి, జనవరి 25, ప్రభాతవార్త:** గిరిజన మహిళ ఎరుకల రాజేశ్వరమ్మ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతు ఆమె చేస్తున్న సేవలు అమోఘమని ప్రశంసాలు అందుకుంటున్న రిపబ్లిక్ డే సంధర్భంగా అవార్డు అందుకోబోతునానరు. నంద్యల జిల్లా మహిళలు అన్ని రంగలలో ముందంజలో ఉన్నారు. నంద్యాల జిల్లా గోస్పాదు గ్రామానికి చెందిన ఎరుకల రాజేశ్వరమ్మ భర్త గద్దం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 2000లో స్టార్ సొసైటి స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పలు సేవా కార ్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్.సి.ఎల్.పి.పాఠశాల ముఖ్యంగా బలకార్మీకులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, ప్రభుత్వ కార్యక్రమాలు విరివిగా ప్రజల్లోకి తీసుకెళుతు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలనే వారికి అదవగాహన కల్పిస్తూ వారిని బడిలో చేర్పించడం, అనాథ పిల్లలను, బిక్షాటన, వీధి బాలలను గుర్తించి చదివించడం, పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి సంఘాలను బలోపేతం చేయడం, వారికి వారు స్వయంగా జీవించేందుకు వారికి పలు రంగాలలో శిక్షణ ఇప్పుస్తూ వారు సొంతంగా ఉపాధి పొందేలా టైలరింగ్, అల్లికలు. వంటి వాటిలో వారికి అవగాహన కలిగించడం వంటి సేవలు అంధిస్తూ డిఆర్‌డిఏ ద్వారా దాదాపు 10 వేల మందికి మిషన్లు ఇప్పించి మహిళలకు అండగా నిలిచిన రాజేశ్వరమ్మ.. ససమగ్ర శిక్షణ ద్వారా రెసిడెన్సియల్ హాస్టల్ అంతే గాక వలసలు వెళ్ళే వారి పిల్లల కొరకు నివారణ కేంద్రాలు, జాతీయ బాలకార్మికుల పునరావాస సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ , బుడగజంగాల పిల్లల కొరకు హాఆస్టల్ రాష్ట్రంలోనే ఒక్కటిగా ఏర్పాటు చేసి విద్యాబుద్దులు నేర్పిస్తున్నారు. ఒక గిరిజన మహిళా ఇలాంటి సేవలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రదబాబునాయుడు మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా రాష్ట్ర అవార్డును ఇచ్చారు. వరదల్లో భాధితులకు ఆమె చేసిన సేవలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎక్సలెన్స్ అవార్డు ఇచ్చి సత్కరించారు. రేపు జరగనున్న రిపబ్లిక్ వేడుకలలో ఎరుకలి రాజేశ్వరమ్మ అవార్డు అందుకోబోతున్నారు.

# చదరంగము పోటీలు విద్యార్థుల మేదాశక్తికి పదునుపెట్టుతుంది





**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :** చదరంగము పోటీలు విద్యార్థుల క్రీడా మేదాశక్తిని ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని డాక్టరు రవికృష్ణ అన్నారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కాలేజిలో 17సంవత్సరాల లోపు బాలబాలికల చదరంగము పోటీలు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారము నిర్వహించారు. ఈ పోటీలోజిల్లా చదరంగము పోటీ అధ్యక్షలు డాక్టరు రవికృష్ణ, యన్అర్‌జిచెస్ అకాడమి అధ్యక్షులు కామినేని పల్లెసర్పంచు మేరువ చిన్న నరసింహారెడ్డి చదరంగమె బోర్డు పావులు కదలించి లాంచనంగా టోర్నమెంటును ప్రారంబించారు. అధ్యక్షులు డాక్టరు రవికృష్ణ మాట్లాడుతూ చదరంగము పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా మేదాశక్తిని అలాగే విద్యార్థుల్లో ఏకాగ్రతను మెరుగు పరుస్తుందనాన్నరు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర పోటీల్లో నంద్యాల జిల్లా తరుపున పాల్గొంటారని చెప్పారు. మేరువ చిన్ననరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ద్వారా గెలుపు ఓటమిలను స్వీకరించే అత్మస్థైర్యం పెరుగు తుందని అన్నారు, గెలిచిన వారు మళ్లీ నిరంతరము గెలువాలని ఓటమి చెందిన వారు నిరంతర సాదన ద్వారా భవిషత్తులో గెలుపును సాదిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంపై బహిరంగ వేలం..

**: మత్స్య శాఖ రీజినల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు వెల్లడి..**



**కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త :** కోసిగి సమీపంలో నిర్మించిన పులికనుమ రిజర్వాయర్ చెరువులో చేపల పెంపకంకు సంబందించి వేలం పాటను బహిరంగంగా నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ రీజినల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు..ఈ మేరకు ఆయన వేలం నోటీసును విడుదల చేసారు.. కోసిగి పరిధిలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నందు మత్స్య సంపదను 1435 ఫసలి కింద వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఈ వేలం పాటలో పాల్గొనే పోటీదారులు ఈ నెల 31వ తేది ఉదయం 11 గంటలకు కోసిగి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో హాజరు కావాల్సిందిగా కోరారు.. ఈ వేలం పాటలో పాల్గొనే పోటీదారులు వారి ఆధార్‌కార్డుతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరావత్తు రూ.15 వేలను చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చునన్నారు..కాగా ధరావత్తు(డిపాజిట్) కింద కట్టిన రూ.15 వేలు తిరిగి పోటీదారుడికి ఇవ్వబడుదన్నారు..ఈ వేలం పాటలో అధికంగా పాడిన లీజుదారుడికే ఈ చేపల పెంపకం అనుమతి ఇవ్వబడునన్నారు..ఒక వేళ ప్రభుత్వం నిర్ణయించిన వేలం రుసుం రాకపోతే ఆ వేలంను రద్దు చేయబడునన్నారు..ముఖ్యంగా ఈ వేలం పాటను దక్కించుకున్న లీజ్‌దారుడు చెరువులోని మత్స్య సంపదను తప్ప నీటిని వినియోగించుకోరాదని, పెంచిన చేపలను పట్టే సమయంలో తూముల నుండి గానీ కట్టకు గండ్లు పెట్టి గానీ నీరు తొలగించి చేపలను పట్టరాదనే నిబంధనను ఉల్లంఘించరాదన్నారు..కావున ఈ నెల 31వ తేదిన బహిరంగ వేలం నందు ప్రజలు షరత్తులకు లోబడి ఎవరైనను పాల్గొనవచ్చున్నారు..

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



**క్రిష్ణగిరి, జనవరి 25, ప్రభాతవార్త :** భారతదేశంలోని ప్రతి పౌరుడు ఓటుహక్కును వినియోగించుకోవాలని క్రిష్ణగిరి ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ రాజేశు అన్నారు. ఆదివారం రోజు మండల కేంద్రంలోని క్రిష్ణగిరిలో ఓటరు దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఫ్లక్ కార్డులను ధరించి గ్రామ ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు యువతి,యువకులు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.రాజ్యాంగ బద్దంగా పౌరులు తమకు నచ్చిన నేతను ఎన్నుకోవడానికి రాజ్యాంగం మనకు కల్పించిదన్నారు. ఓటు అనేది ఎంత ముఖ్యమైనదో వివరించారు. రెవెన్యూఅధికారులు,బి.యల్.ఓలు, గ్రామసేవకులు పాల్గోన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటీజన్లకు సన్మానం



**కౌతాళం, జనవరి 25, ప్రభాతవార్త ;** జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే సందర్బంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటీజన్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. తహసీల్దార్, బీఎల్‌వోలు, కార్యాలయ సిబ్బంది వెంకటపతిరాజు, రాజానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతిఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఓటు యొక్క విలువలను వివరించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థినీలు ఎంపిక

**- విద్యార్థినీలకు అభినందనలు**



**ఆదోనిలీగల్, జనవరి 25, ప్రభాతవార్త ;** విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కర్నూలు జిల్లా టీం తరపున కోసిగి నుంచి ముగ్గురు, ఆదోని నుంచి ఇద్దరు అమ్మాయిలు ఎంపికయ్యారు. కె.కీర్తన, టి.వీరేశమ్మ, ఈ.సౌమ్య, ఎ.పల్లవి, ఈ. శిరీషతో పాటు ఆదోని పట్టణంలోని వాల్మీకి నగర్‌కు చెందిన కస్తూరిభాయ్ స్కూల్ పీఈటీ, కోసిగి కబడ్డీ కోచ్‌గా సుమలత ఎంపికయ్యారు. వీరిని ఎంపిక చేసిన కర్నూలు కబడ్డీ సోషల్ జిల్లా సెక్రటరీ ఆర్.సుధాకర్, జాయింట్ సెక్రటరీ అమర్ ప్రకాష్ క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల్లో రాణించేవారికి మంచి భవిష్యత్ ఉంటుందని, క్రీడల్లో సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు.

# గని గ్రామంలో ఘనంగా రథ సప్తమి వేడుకలు



**గడివేముల, జనవరి 25, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామంలో శ్రీ భాను (సూర్య భగవానుడు) మండలాంతస్థ లక్ష్మినారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. రథ సప్తమి వేడుకల విశేషాలను అర్చకులు భక్తులకు తెలియజేశారు.

# ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం



**వెల్దుర్తి, జనవరి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.తహశీల్దార్ కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీగా పాతబస్టాండ్ చేరుకున్నారు.పాతబస్టాండ్‌లో ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఓటు హక్కు మన జన్మహక్కు అన్నారు.నా ఓటు నా ఆయుధం నా ఓటు నేనే వేస్తా అని నినాదాలు చేశారు.18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. విఆర్వోలు, విఆర్ఏలు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 28 నుంచి కౌలుట్ల చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**దేవనకొండ, జనవరి 25, ప్రభాతవార్త ;** మండలంలోని కౌడిన్యాశ్రమము కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలిసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వీరయ్య ఆదివారం తెలిపారు. ఈనెల 28న అర్ధరాత్రి స్వామివారి పర్వతారోహణము, 29న మాఘ శుద్ధ ఏకాదశి గురువారం ధ్వజారోహణం, అనంతరం సూర్యప్రభ వాహనం, 30న శేష వాహనం, 31న స్వామివారి కళ్యాణోత్సవం, ఉదయం రథ కలశ స్థాపన, రథాంగ హోమం, రథ పూర్ణాహుతి బ్రహ్మారథం, రథాంగ హోమం, రథబలి, బ్రహ్మబలి అనంతరం గరుడ వాహన ఉత్సవం, ఫిబ్రవరి 1న ఉదయం స్వామివారికి గజవాహన ఉత్సవం, సాయంత్రం స్వామివారి రథోత్సవం, 2న వసంతోత్సవం, చక్ర స్నానము, మహామంగళహారతులు, పర్వతా అవరోహణం, రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మద్దికెరలో రాతిదూలం పోస్టర్లు ఆవిష్కరణ



**మద్దికెర, జనవరి 25, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మద్దికెరలోని మద్దమాంబదేవి రథోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారంనాడు రాష్ట్రస్థాయి సీనియర్ ఒంగోలు ఎద్దుల రాతిదూలం పోస్టర్లను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ పోటీలు ఫిబ్రవరి 4వ తేదీన చేపడుతున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 9849409827 నంబర్‌ను సంప్రదించాలన్నారు. అలాగే రాయలసీమ స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు చొక్కా సునీల్‌కుమార్ తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**- వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి**



**మంత్రాలయం, జనవరి 25, ప్రభాతవార్త ;** మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో బోగా వీరేష్ మరణించడంతో ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురంరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి పరామర్శించారు. ఆదివారం రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని బోగా వీరేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల తరపున తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, వైఎస్సార్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, నారాయణ పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ, జనవరి 25, ప్రభాతవార్త;** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా పూల నాగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు. పూల నాగరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన హయాంలో అనంతపురం జిల్లాలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారన్నారు. పూల నాగరాజు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి పౌరుడు ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలి



**హొళగుంద, జనవరి 25, ప్రభాతవార్త;** ప్రతి పౌరుడు ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలని ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.నాగరాజు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలకేంద్రమైన హొళగుందలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ సూచనలతో అంబేద్కర్ సెల్ ్ఫ హెల్ ్ఫ గ్రూప్, వరలక్ష్మి సెల్ ్ఫ హెల్ ్ఫ గ్రూప్ ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఓటు హక్కుపై ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.నాగరాజు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామని, ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరుడి ముఖ్య బాధ్యత ఓటు హక్కు అని గుర్తు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇప్పటి నుంచి ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీజనల్ హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు అభ్యర్థులుగా నిలబడి ఎన్నికలంటే ఎలా ఉంటాయో ఓటర్లు ఎలా ఉండాలో డెమో ఏర్పాటు చేసి అవగాహన పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్య, సిబ్బంది సుజాత, ఈరమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తికి పత్తికొండ ఎమ్మెల్యే రాక

**వెల్దుర్తి, జనవరి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తికి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సోమవారం వస్తున్నారని వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న హోమియోపతి వైద్యశాలకు భూమి పూజ చేసేందుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి హోమియోపతి వైద్యశాల డాక్టర్.భారతిదేవి పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు తన ఓటు హక్కు విలువను గుర్తించాలి




**పత్తికొండ,జనవరి 25,ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు తన ఓటు హక్కు విలువను గుర్తించి భాధ్యతగా వినియో గించుకుంటే దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని ఆర్డీఓ భరత్‌నాయక్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్లు దినోత్సవాలు సంధర్భంగా స్తానిక ప్రభుత్వ వసతి గృహం నుండి తేర్ బజారు వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ యువతి యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. మంచి నాయకుడుని ఎన్నుకొని ప్రోత్సాహించినటువంటి ఓటు నాడీని పసిగట్టి డబ్బులతో ఓటు కొనుక్కొనే పరిస్థితులకు స్వస్థి పలకాలని, ఓటర్లు అందరు చైతన్య వంతం అయినప్పుడు ఇటువంటి పరిస్థితులకు తావుండదన్నారు. తహసీల్దార్ హుస్సేన్‌బాష, ఎన్నికల డ్యూటి లక్ష్మి వీరేష్, సర్వే గాది లింగప్ప, హెచ్‌ధభ్యూ నాగరాజు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీభీమలింగేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి శివదీక్షా స్వాముల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అలాగే అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం శివస్వాములు సూర్యభగవాన్ రంగవల్లిని నిర్వహించి స్వామివారికి మహా మంగళహారతి నిచ్చారు. ఆలయ అర్చకుడు యుగేంద్రస్వామి మాట్లాడుతు ఈ రోజు చాల విశిష్టమైనదని రథసప్తమి గురించి వివరించారు. శివస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలి



**నందికొట్కూరు,జనవరి 25,ప్రభాతవార్త:** ఉపాధీ హామీ పథకాన్ని దెబ్బకొట్టే నూతన చట్టాన్ని వెంటనే రద్దు చేసి పాత చట్టాన్ని పునరుద్దరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో ఉపాధి హామీ చట్ట సవరణ పై కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలనే ఉద్దేశ్యంతో 2021 లో 1.11.000 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించగా 2024, 2025లో కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నూతన ఉపాధీ హామీ చట్టాన్ని రద్దు చేసి పాత పద్దతిని పునరుద్దరించేంత వరకు ఆందోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగన్న, తారేష్, లక్ష్మన్న, నాగేంద్ర, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



**తుగ్గలి,జనవరి 25,ప్రభాతవార్త:** అర్హులైన యువతి యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల తహాసిల్దార్ రవి తెలిపారు. మండల కేంద్రమైన తగ్గలిలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో తహాసిల్దార్ రవి, ఎస్ఓ షాహీన్ ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహాసిల్దార్ మాట్లాడుతు ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఒక ఆయుధమన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు వచ్చిన తరువాత ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆర్.ఐ.వెంకటరాముడు, వీఆర్వోలు నవీన్ పటేల్,రంగన్న, బి.ఎల్.వో. వినోద్, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

# పెండేకల్లులో హోరాహోరిగా బండలాగుడు పోటీలు



**తుగ్గలి,జనవరి 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాశీం స్వామి ఉరుసు మహోత్సవం సంధర్భంగా ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలను ఆ గ్రామ టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ బర్మా వీరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతి, మాజీ జడ్పీటిసి సభ్యురాలు కె.వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు తిమ్మయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఈ బండలాగుడు పోటీలలో 13జతలు పాల్గొన్నాయి. మొదటి విజేతకు బహుమతి దాత మాజీ సర్పంచ్ బర్మా వీరేష్ రూ.50 వేలు, రెండవ విజేతకు బహుమతి దాత మేకల ఓబులప్ప రూ.40 వేలు, మూడవ విజేతకు బహుమతి దాతలు చిన్న గుంటి కాసీంనాయుడు, లక్ష్మికాంత్‌రాజు రూ.30 వేలు, నాలుగవ విజేతకు బహుమతి దాతలు బర్మాకౌసిక్, మేకల కవీంద్రరూ.20 వేలు, అయిదవ విజేతకు బహుమతి దాతలు నాగభూషి, చిన్న సంజప్ప రూ.10 వేలు, ఆరవ విజేతకు బహుమతి దాతలు పెద్ద తిమ్మప్ప, శ్రీనువాసులు గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**వెలుగోడు,జనవరి 25,ప్రభాతవార్త:** పట్టణంలోని రెవిన్యూ కార్యాలయం వద్ద 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తహాసిల్దార్ శ్రీనువాసుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో యువతి యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రతి పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును భాధ్యతాయుతంగా, నైతికంగా వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ఈ వేడుకల ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచడం ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిలిచిందన్నారు. డిప్యూటి తహాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్.ఐ. సత్య నారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రామిరెడ్డి, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరూ ఓటర్ నమోదు చేయించుకోవాలి

**- మంత్రాలయం నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారిణి అనురాధ**




**మంత్రాలయం, జనవరి 25, ప్రభాతవార్త;** అర్హులైన ప్రతిఒక్కరూ ఓటర్ నమోదు చేయించుకోవాలని మంత్రాలయం నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారిణి అనురాధ, తహాసీల్దార్ రమాదేవి, ఎన్నికల డిప్యూటీ తహాసీల్దార్ గురురాజారావు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను మంత్రాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా జూనియర్ కాలేజీ, హైస్కూల్‌లో కేటగిరి చర్చా పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులకు బహుమతులను అందించారు. కూడలిలో మానవహారంగా ఏర్పడి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లకు సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతిఒక్కరూ ఓటు యొక్క ఉపయోగాలను తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు ఉపయోగ పడుతుందన్నారు. వీఆర్వో భీమన్నగౌడ్, సిబ్బంది వీరేష్, ఎర్రప్ప పాల్గొన్నారు.

# హామీల సాధనకై దశలవారీగా పోరాడదాం

**- ఎస్టీయూ నాయకుల పిలుపు**

**హొళగుంద, జనవరి 25, ప్రభాతవార్త;** ఆర్థిక అంశాలపై ఎన్నికల మేనిఫెస్టో హామీల సాధన కోసం ఎస్టీయూ దశలవారీగా పోరాటానికి పిలుపునిచ్చినట్లు ఎస్టీయూ మండల గౌరవాధ్యక్షులు ఎస్.పోతరాజ్ తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఎస్టీయూ మండలాధ్యక్షులు కె.శరణబసవప్ప అధ్యక్షత వహించి రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్వర్యంలో దశలవారీ పోరాట కార్యక్రమం చేపడతామన్నారు. ఈనెల 30న మండల తహసీల్దార్‌లకు వినతి పత్రాల సమర్పణ, ఫి బ్రవరి 10న అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా, ఫిబ్రవరి 25న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిలర్ జి.దొడ్డబసప్ప మాట్లాడుతూ ప్రధాన డిమాండ్ అయిన 12వ పీఆర్‌సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి డి.పాండురంగ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వివరాలు పే స్లిప్‌లో తెలియజేసి వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్ల కౌన్సిలర్లు వై.వెంకటేష్, బి.టి.ఖలందర్, ఎం.ధనుంజయ, ఎన్.ఈరన్న, ఎస్టీయూ నాయకులు ఎం.మూసాసాబ్, శేఖరప్ప, గాదిలింగప్ప, చిరంజీవి పాల్గొన్నారు.



# నవరత్నాల పేరతో నయవంచన చేసి పార్టికి.. పుట్టగతులు లేకుండా చేస్తాం




**నంద్యాల, జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలోఉన్న ప్రజలను గతంలో వైసిపి పార్టీ నవ రత్నాలు అంటు నయవంచన చేసిందని అ పార్టికి ఇక రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేస్తామని నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టి అద్యక్షురాలు, పాణ్యం యంయల్ఎ గౌరుచరితారెడ్డి అన్నారు. జిల్లా తెలుగు దేశంపార్టిఅద్యక్షురాలు గౌరుచరితారెడ్డి ప్రమాణ స్వీకారము చేసిన పిదన విలేకర్లతో మాట్లాడుతూ సమాజమే దేవాలయం కర్యకర్తలే దేవుళ్లు అనే స్వర్గియ నందమూరి తారకరామారావు ఏర్పాటుచేసిన పార్టిఈ తెలుగు దేశం పార్టి ప్రస్తుతము చంద్రబాబునాయుడు సారథ్యంలో అబివృద్దే ధ్యేయం అనే నినాదముతో అబివృద్ధి దిశగా ముందుకు వెళ్లుతున్న మన కూటమి ప్రభుత్వం నాకు జిల్లా అద్యక్షురాలిగ ఇచ్చినందుకు ఈ పదవిని అలంకార ప్రాయంగా కాకుండా ఒక బాద్యతతో ఈ ప్రభుత్వం నాకు ఇచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విదముగా 2024లో 7 స్థానాలకుగాను 7 సాదించి వైసిపి పార్టికి చుక్కలు చూపించామని చెప్పారు. అలాగే మనజిల్లాలో ఉన్నఒక లోక్ సభ స్థానమును కూడా మనమే కైవశము చేసుకుని క్లిన్ స్విప్ చేయడము జరిగిందన్నారు. కార్యకర్తలను గత వైసిపి ప్రభుత్వం ఎంతో ఇబ్బందులు పెట్టినకూడా ఓర్చుకుని మా ప్రభుత్వం మీద నమ్మకములో మమ్ముల్ని గెలిపించినందుకు వారికి అన్ని వేళల సహాయంగా ఉంటానన్నారు. రాబోవు స్థానిక సంస్థఎన్నికల్లో కూగా క్లిన్‌సిప్ చేసి అన్ని సీట్లు గెలుచుకుని అ పార్టికి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేస్తామన్నారు. కూటిమి ప్రభుత్వం అదికారములోకి వచ్చినప్పటి నుండి అబివృద్ధి విషయంలో దూసుకు పోతుందని మా ప్రభుత్వంరైతుల ప్రభుత్వమన్నారు.



# 77వ గణతంత్ర దినోత్సవ.. వేడుకలకు సర్వం సిద్ధం

**– ఆకర్షణగా నిలువనున్న పోలీస్ కవాతు**
**– జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః**
77వ గణతంత్ర దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు అదేశించారు. పట ్టణంలోని గవర్నమెంటు డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు గణతంత్ర వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ కవాతును జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ మంజునాథ్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తు పోలీస్ కవాతును రిహార్సల్స్ నిర్వహించారు. ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథులు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. అద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్‌లో పోలీస్ అధికారులు, ఏఆర్ పోలీసులు, సివిల్ పోలీసులు, హోంగార్డ్స్, సిబ్బంది, ఎన్‌సీసీ విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని సోమవారం జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్‌బాబు, ఉమామహేశ్వర్‌రెడ్డి, మనోహర్‌లు పాల్గొన్నారు.



# రథసప్తమి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నందికొట్కూరు,జనవరి 25,ప్రభాతవార్త:**
పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీ ఛాయాఉషా సమేత శ్రీసూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు, కళ్యాణమహోత్సవ కార్య క్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గితా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ హోమం మరియు పూజా కార్యక్రమాలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి స్తానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సూర్య జయంతి వేడుకలు



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి25,ప్రభాతవార్త :**
శ్రీగిరిలో రథసప్తమి రోజున సూర్యజయంతిగా జరుపుకోవడం ఆచారంగా కొనసాగుతుంది. ఆదివారంనాడు మాఘ శుద్ధ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకోని ఆలయ ప్రాంగనలోని అక్కమహదేవి అలంకార మండపంలో సూర్యారాధన జరిపించారు. ఈ కార్యక్రమానికి ముందుగా దేశం శాంతి సౌబాగ్యాలతో విలసిల్లాలని, పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి అయురారోగ్యాలు కలిగిఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ ఆర్చకులు, వేదపండింతులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగానే సూర్యయంత్రపూజ, వేదపారాయణలు, అరుణపారాయణ, జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండింతులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకల్లో ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, జనవరి 25, ప్రభాతవార్తః**
రథసప్తమి వేడుకల సందర్భంగా మండలంలోని పార్నపల్లె గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డాకు గ్రామ తెదేపా నాయకులు మురళీమోహన్‌రెడ్డి బుల్లెట్ రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం గ్రామంలోని శ్రీసంజ్ఞదేవి సమేత శ్రీసూర్యనారాయణస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ ఉపాధ్యక్షుడిగా జనార్ధన్‌రెడ్డి

**మహానంది, జనవరి 25, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా మహానంది మండలం తమడపల్లె గ్రామానికి చెందిన శ్యామల జనార్ధన్‌రెడ్డి ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్డురవాణాశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిల ఆద్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర ్భంగా స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.



# 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా..

**: ఓటు అనేది ఒక ఆయుధం తాసిల్దార్ శేష పణి..**

**ఆదోని క్రైమ్ జనవరి 25, ప్రభాతవార్త :**
ఆదోని ప్రజాస్వామ్యంలో పౌరులకు ఓటు అనేది ఆయుధం లాంటిదని ఆదోని తాసిల్దార్ శేష పణి తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ మైదానం నుండి కోట్ల కూడలి వరకు నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు కోట్ల కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పౌరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు పైపడ్డ వారందరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు ద్వారా నచ్చిన వారిని ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్కు వెళ్లి నిర్భయంగా ఓటు వేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదు అన్నారు నిష్పక్షపాతంగా ఉద్యోగులు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లో బాబు రుద్ర గౌడ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పెద్దయ్య లక్ష్మన్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాగిణి వసంత అంజనమ్మ మెప్మా సీఈఓ వీరారెడ్డి మున్సిపల్ రెవిన్యూ ఉద్యోగులు అంగన్వాడీలు ఉన్నారు.




# యువత చెడు అలవాట్లు మానుకోవాలి : మంత్రాలయం సీఐ

**మంత్రాలయం, జనవరి 25, ప్రభాతవార్త;**
సమాజంలోని యువత చెడు అలవాట్లు మానుకోవాలని మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు అన్నారు. ఆదివారం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎం.తాండ గ్రామంలో ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ యువత మద్యం సేవించడం, జూదం ఆడడం, మట్కా, గంజాయి సేవించడం తదితర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాముడు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా పామయ్యతాత తిరుణాల ఉత్సవాలు

**– బొమ్మిరెడ్డిపల్లిలో నేడు ఒంగోలుజాతి కోడెల బండలాగుడు పోటీలు...**
**– ఈ ఉత్స వాలకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,డిఐజి,జిల్లా ఎస్పీ,మాంటిస్సోరి పాఠశాల నిర్వాహకులు హాజరు...**



**వెల్దుర్తి,జనవరి25,ప్రభాతవార్త :**
మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పామయ్యతాత తిరుణాల ఉత్స వాలు గ్రామపెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై పామయ్యతాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పామయ్యతాత తిరుణాల ఉత్స వాలను పురస్కరించుకొని జిల్లా తెదేపా నాయకులు, మాజీ ఎంపిపి శైలజాసు బ్బరాయుడు, రామాంజనేయులు కుటుంబసమేతంగా పామయ్య తాత ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు.

**– సప్తమాంకములు నాటక ప్రదర్శన..**
పామయ్యతాత తిరుణాలను పురస్కరించుకొని సప్తమాంకమలు నాటక ప్రదర్శన రంగస్థల కళాకారులచే నిర్వహించారు. చింతామణి సుబ్బిశెట్టి డ్రామా సైతం అందరిని అలరించింది.

**– బొమ్మిరెడ్డిపల్లిలో నేడు ఒంగోలుజాతి కోడెల బండలాగుడు పోటీలు..**
పామయ్యతాత తిరుణాల సందర్భంగా ఈనెల26న సోమవారం ఒంగోలుజాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిబహుమతి రూ. 50వేలు, రెండోబహుమతి రూ. 40వేలు, మూడోబహుమతి రూ. 30వేలు, నాలుగోబహుమతి రూ. 20వేలు, ఐదోబహుమతి రూ. 10వేలు, ఆరోబహుమతి రూ. 8వేలు, ఏడోబహుమతి రూ. 5వేలు నగదును దాతలచే ఏర్పాటుచేశామన్నారు. ఈ పోటీలను ప్రారంభించేందుకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు, కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్, డిఐజి(కర్నూలు ఇంచార్జ్ ఎస్పీ) విక్రాంత్ పాటిల్, మాంటిస్సోరి కర్నూలు విద్యాసంస్థల నిర్వాహకులు క్రిష్ణమోహన్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. 27న గిరకబండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటిబహుమతి రూ. 20వేలు, రెండో బహుమతి రూ. 10వేలు, మూడోబహుమతి రూ. 5వేలు నగదును విజేతలకు దాతలచే ఇవ ్వబడునన్నారు. పోటీలలో పాల్గొ నేవారు కళ్యాణ్ 8328252686, శ్రీనాథ్95024447140, నాగరాజు9676515456అను నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ ఉత్స వాలు మాజీ ఎంపిపి శైలజసుబ్బరాయుడు, గ్రామప్రజలతో కలిసి నిర్వహిసు ్తన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, నాయకులు రామాంజనేయులు, కోదండపాణి, కళ్యాణ్, శ్రీనాథ్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం ప్రతిపౌరుడి బాధ్యత : జాయింట్ కలెక్టర్




**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఓటర్లుగా నమోదు అయిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో 16వ జాతీయ ఓటర్ల దినోత ్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్వో రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, శివనాగజ్యోతి, నరసింహులు, ఎస్‌డిసి కొండయ్య, రాంభూపాల్‌రెడ్డి, నిత్యానంద రాజు, మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతిపౌరుడికి కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు గుర్తింపుకార్డులేని అర్హులైన వారిని గుర్తించి వారికి తప్పనిసరిగా ఓటరు గుర్తింపుకార్డులు అందజేయాలని ఎన్నికల విభాగ అధికారులకు సూచించారు. ఓటువేయకుంటే ఏమవుతుందని అనే నిర్లక్ష్యభావనను విడనాడి ప్రతిఓటరు ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్‌శాతాన్ని పెంచేదిశగా సహకరించాలన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత ్సవం సందర్భంగా నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆ ప్రతిజ్ఞకు ప్రతిఒక్కరు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలే పునాదిలాంటివని భారత ఎన్నికల ప్రధాన అధికారి చెప్పిన మాటలను జేసి గుర్తుచేశారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసినందుకు జిల్లా తరుపున జిల్లా కలెక్టర్ రాజకుమారి విజయవాడలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చేతులమీదుగా అవార్డు స్వీకరించడం గర్వకారణమని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస, వ్యాసరచన పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. ఈకార్యక్రమం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరుపున ఈఆర్వోలు జాయింట్ కలెక్టర్‌ను దుశ్శాలువతో సత్కరించారు. ఈఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని సమర్థవంతంగా అమలుచేసిన విఆర్వోలు, ఏఈఆర్వోలు, బూత్‌స్థాయి అధికారులకు జ్ఞాపికలు, ప్రశంసపత్రాలను జాయింట్ కలెక్టర్ అందజేశారు.




# శివవరంలో వైభవంగా సూర్య రథసప్తమి వేడుకలు

**: ఆలయానికి పోటెత్తిన భక్తులు**



**బనగానపల్లె నవంబర్ 25 ప్రభాతవార్త :**
అవుకు మండలం శివవరం గ్రామంలో అరుదైన ,పురాతనమైన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి . ఈ దేవస్థానం వేయి సంవత్సరాల క్రితం అప్పటి తూర్పు చాళుక్య రాజులు నిర్మించారని ప్రతీతి. ఈ దేవస్థానంలో కుడివైపున కశ్యప ప్రజాపతి ఎడమవైపున ఛాయాదేవి నడుమ శ్రీ సూర్యనారాయణ కలిసి ఉండడంతో ఈ క్షేత్రం అత్యంత ప్రసిద్ధిగాంచింది. ఆరోగ్యం భాస్కరాదిక్షేత్ అన్నట్లు రథసప్తమి రోజున శ్రీ సూర్యభగవానుని దర్శనం చేస్తే పాపకర్మలు పరిహారమై ఆయురారోగ్యాలు సంప్రాప్తిస్తాయని భక్తుల నమ్మిక. దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించి పూజించుకున్నారు. ప్రతియేటా శివవరం గ్రామస్తులు కమిటీగా ఏర్పడి సూర్య జయంతి మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రథసప్తమి రోజున స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి వివిధ పూలమాలలతో అలంకరించి అర్చన చేశారు. 6 గంటల నుంచి సామూహిక ఆదిత్య హృదయ పారాయణం, సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చెక్కభజన కార్యక్రమం భక్తులను అలరించింది.



# మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి

**– వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్**



**ఆదోనిటౌన్, జనవరి 25, ప్రభాతవార్త;**
మహిళలు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆదోని వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, ఆడ పిల్లలైన లైంగిక దాడులు జరిగితే లేదా ఎవరైనా లైంగిక దాడులు చేయాలనే ఆలోచన కలిగితే ప్రభుత్వం తీసుకునే కఠినమైన చట్టాల గురించి ఆదోని వన్ టౌన్ సీఐ వివరించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరావతి నగర్ కాలనీలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా, జూదం, అక్రమ సారా మొదలైన చట్ట వ్యతిరేకమైన పనులు చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజహిత కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెల్లాల మధుసూదనశర్మ, పరశురాం, యశోదమ్మ, ఫాతిమా, చంద్రకళ, ఏఎస్ఐ తిరుపాల్‌నాయక్, వీరశేఖర్, రైటర్ అశోక్, మహిళా పోలీసులు సింధు, హైమావతి పాల్గొన్నారు.

# అందరి సహకారములో జిల్లాలో పార్టిని మందుకు నడిపిస్తాం

**నంద్యాల, జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల జిల్లాలో మొన్న తిరుగులేని శక్తిగా అవగరించి 7 స్థానాలకు ఏడు సాదించి ముందుకుదూసుకుపోతున్న తెలుగు దేశం పార్టిని ఇదే పందాతో ముందకునడిపిస్తామని జిల్లా తెలుగు దేశం అద్యక్షురాలు గౌరుచరితారెడ్డి జిల్లా ప్రదాన కార్యదర్శి యన్‌యండిపిరోజ్ లు అన్నారు నంద్యాల జిల్లా తెలుగు దేశం పార్టి అద్యక్షులు, కార్యదర్శిలుగా పాణ్యం యంయల్ఎ గౌరు చరితారెడ్డి, కార్యదర్శిగాయన్‌యండి ఫిరోజ్‌ను అదిష్టానము నియమించింది. దీనితో వారు అదివారము ప్రమాస స్వీకారము చేశారు ఇందులో రాష్ట్ర మంత్రులు బిసిజనార్దనరెడ్డి ,యన్‌యండిఫిరోజ్, యంయల్ఎలు, గిత్తా జయసూర్య, బుడ్డారాజశేఖరరెడ్డి, మంద్రా శివానందరెడిమల్లెల రాజశేఖరరెడ్డి వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ జిల్లా తెలుగు దేశం పార్టి ఎంతో ప్రతిష్టముగా ఉందని దీనిని ఇదే పందాతో ముందుకు నడిస్తు అందరి కులుపుకుని పోతతూ రాబోయో స్థానిక సంస్థఎన్నికల్లో సాదారణ ఎన్నికలకు దీటుగా విజయదంకా మ్రోగిస్తామన్నారు.

